# పుట్టినరోగం కుదరాలంటే....?

(గతసంచిక తరువాయి) : : శ్రీ గోటేటి రామారావు

వియ్యంకుడు అంటూన్న మాట్లన్నీ వింటూన్నాడు. రామచంద్రంగారు వృద్ధజంబుకంలా కూర్చుని—

ఎదురుగుండా నిలబడి ఉన్న శరభయ్యని కూర్చోమనైనా అనలేకపోయాడు ఆ మానవుడు— శరభయ్యే ప్రక్కనున్న బల్లమీద చతికిలబడ్డాడు -

'సరే' కాని బావగారు! మీరన్నవన్నీ మీకు సమంజసంగానే ఉండవచ్చు—కాని, యీలోటంతా ఎవరిది అంటారు? ఏదో పెళ్ళికాలమందు అల్లుడు ముచ్చటగా అడిగాడు గదా. వాని ముద్దు కాస్తా తీరుద్దామని యింతవరకు మీకు ఉద్దేశ్యం కలుగకపోవటం ఏమైనా న్యాయంగా ఉందా చెప్పండి? అవన్నీ ముద్దుముచ్చట్లుగాని, ఆమాత్రం వస్తువులు మేం కొనుక్కోలేమనుకున్నారా? మీ సంసారమంతా దోచి మీ అల్లుడికేమన్నా పెట్టమన్నామా?—యిప్పుడు యింక అవన్నీ ఎందుకులెండి. సంసారమన్న తరవాత చీటికిమాటికీ అనేకం యిబ్బందులొస్తుంటాయి-ఒకరి చేతుల్లో పెట్టినతరవాత అమ్మాయి ఆసరా అవాలంటే ఎల్లాగ చెప్పండి! పోనీ మీఅమ్మాయి యిక్కడ కోడరికంతో అష్టకష్టాలుపడుతోందా అంటే అదీలేదాయె! యీనీళ్ళు పడక కాస్త మోసు కాస్తంత చిక్కతోంది. అంతే! కాకపోయినా! పెళ్ళిఅయిన పడుచుకిఅత్తిల్లే ఆనందం కాని, పుట్టిల్లు ఏమంత సుఖంచెప్పండి! అయినా! కాపరానికొచ్చి రెండేళ్ళేగా అయింది! మీరు అప్పుడప్పుడువచ్చి చూస్తూనే ఉన్నారు. అమ్మాయి వచ్చి మీ కష్టాలన్నీ తీరుస్తుందా ఏమైనానా! ఇంతకీ! ఈ గొడవంతా నాకెందుకు? మీ అల్లుడు సెలవలకి యింటికి వస్తాడుకదా!— వాడితో విషయం అంతా చెపుతాను. ఏమంటాడో! మీకు తెలియందేముంది బావగారు! ప్రాజ్ఞత వచ్చినవాడు, చదువుకుంటూన్నవాడు. వాడిష్టమైతేసరి—సంవత్సరాలతరబడి మీ అమ్మాయిని మీ యింట్లోనే ఉంచుకుందురుగాని, ఏమంటారు బావగారు! అంతేనా?

రామచంద్రం అంటూన్నమాటలు వింటూంటే శరభయ్య శరీరం దహించుకుపోతూంది. అమాంతంగా మీదపడి మింగేద్దామా అన్నంతకోపం గలిగింది. ఆవేశం పట్టలేక నిలబడి—

"బావగారూ! చాలు! నాకీవేళ జరిగిన సత్కారం చాలు! మిమ్మల్ని బావగారూ—అని పిలవటం కూడా నాకూ నిజంగా నీచంగాతోస్తుంది. ఛీ! ఛీ! నీ లోభిత్వమే ఎప్పటికైన నిన్ను నాశనం చేస్తుంది. కసాయివాడివికంటే అధమాధముడవు—నీకూ ఆడపిల్ల ఉంది—నావుసురు నీకు ఎప్పటికైనా తగులకపోదులే! ఏనాడయితే పిల్లని యింతలో పంపడానికి వీల్లేదని వ్రాశావో ఆనాడే అనుకున్నాను నీవు యిలాంటి దుర్మార్గపు ఆలోచనతో ఉన్నావని—నాకు ఒక్కత్తే ఆడపిల్లనుకుంటాను. సీతమ్మ అసలు పుట్టనే లేదనుకుంటాను. ఇకమీదట నీగడప తొక్కితే 'ఛీ! ఛీ!' -ను. నేటితో నీకు నాకు ఋణం తీరిపోయింది"—

అంటూ శరభయ్య ఒక్క నిముషం అక్కడ నిలబడలేదు. ఈ మాట్లన్నీ అంటూన్నది తన వియ్యంకుడు శరభయ్యేనా! అని ఆశ్చర్యపోతున్నాడు రామచంద్రం—శరభయ్య ఎప్పుడు వెళ్ళిపోయాడో కూడా జ్ఞప్తిలేదు. అంతవరకు, మామూలు గొడవే కదా అని విని ఊరుకున్న, యింటిల్లిపాదీ ఒక్కసారిగా వాకట్లో కొచ్చేశాడు—పాపం! సీతమ్మ మొదటినుంచీ యీగొడవంతా ప్రక్కగదినుండి వింటూనేఉంది. ఆ మహాఇల్లాలి మనస్సు ఎంతఖేదపడిందో!—

ఏమనుకుందో ఏమిటోగాని తండ్రి వెళ్ళిపోగానే తనుగూడ వెంటనే బిందితీసికొని చెరువుకని దొడ్డి దారిని వెళ్ళిపోయింది—సీతమ్మ చెరువు సమీపించేసరికి శరభయ్య చెరువులోదిగి మంచినీళ్ళు త్రాగుతున్నాడు. తండ్రిని చూచి పలుకరించలేక

పోయింది సీతమ్మ—శరభయ్యగట్టెక్కి చూచేసరికి కూతురు కనపడింది. దుఃఖమాగిందికాదు—కాస్సేపు తండ్రీ కూతుళ్ళు కష్టసుఖాలు మాట్లాడుకున్నారు. తన అత్తార్ని లొంగదీయాలంటే ఒక్కటే ఉపాయం, ఆలోచన కలిగింది సీతమ్మకి. అప్పటి పరిస్థితిలో విపులంగా చెప్పటానికి అవకాశం చాలదు. ఇంటికి వెళ్ళినతరువాత తండ్రికి ఉత్తరం వ్రాస్తానని చెప్పింది. ఆవిధంగా భగవంతుని కృపవల్ల జరిగినట్లయితే తప్పకుండా యీ దెబ్బతో మామగార్కి భర్తకి కూడ బుద్ధివస్తుందని ధైర్యం చెప్పి తండ్రిని సాగనంపి సీతమ్మ యింటికి వచ్చేసింది—

శరభయ్య యింటికి వచ్చిన రెండురోజులకల్లా సీతమ్మ దగ్గరనుండి కవరు ఉత్తరం వచ్చింది. శరభయ్య ఉత్తరమంతా ఒక్కక్షరమైన వదలక చదివి అర్థం చేసుకున్నాడు. భార్యకు కూడ చదివి వినిపించాడు. తన కూతురిబుద్ధికి తగ్గట్టు భగవంతుడు కూడ సాయపడితే కూతురుచేత సత్యనారాయణవ్రతం చేయిస్తానని మ్రొక్కుకుంది—ఆ కన్నతల్లి.

శరభయ్య మర్నాడు ప్రయాణం కట్టాడు—తనకూతురు ఆడబడుచు అత్తవారింటికి. శరభయ్య పొందిన ఆవేదనంతా కూడా విని బాధపడ్డారు, రామచంద్రంగారి అల్లుడు, వియ్యంకుడు కూడాను. ఎల్లాగైనా గాని సీతమ్మ కాపురం చక్కబరుస్తామని తండ్రీకొడుకూ వాగ్దానం చేశారు. శరభయ్య చెప్పిన ఉపాయం ఆచరణలో పెట్టడంప్రారంభించారు. వెంటనే కోడల్ని తీసికొనిరావలసిందని ఉత్తరం వ్రాశాడు రామచంద్రంగారి పేర వియ్యంకుడు—ఒకటి రెండురోజులు ఆలశ్యమైతే టెలిగ్రాముకూడ యివ్వడమైంది. రామచంద్రంగారు గుండెలు కవుక్కుంటూ కూతుర్ని తీసికొని విశాఖపట్టణంవచ్చాడు. పెళ్లికాలమందు తనకుయిస్తానన్న రేడియో సెట్టు, మోటారుసైకిలు యిస్తేనే తన భార్యని ఏలుకుంటాను లేకపోతే ఏలుకోను, వెంటనే తీసికొని వెళ్లిపోవలసిందని రామచంద్రంగారి అల్లుడు ఘర్షన ప్రారంభించాడు. రామచంద్రానికి పై ప్రాణాలు పైకిపోయాయి. పెళ్లికాలమందు అల్లుడు అడిగినమాట నిజమే తను యిస్తానన్నమాటా నిజమే—అప్పట్లో అవన్నీ ఆచరణలోకిరాని వేడుకలనుకొన్నారు. నిజంగా అప్పట్లో అయినట్లయితే రెండింటికీ వెయ్యిరూపాయిలు కూడా అవుసరం లేకపోను. యిప్పుడు కొనాలంటే అధమం మూడువేలేనా ఉంటేనేగాని రావు—రామచంద్రంగారికి ఏమీ పాలిపోవటంలేదు. కూతురిచేత కూడా అల్లుడికి చెప్పించి చూశాడు. తన వియ్యంకుడ్ని అనేకవిధాల బతిమాలాడు. తన కొడుక్కి కూడా టెలిగ్రాం యిప్పించి రప్పించాడు. వానిచేత గూడా బావగారికి చెప్పించాడు. లాభం లేకపోయింది—అప్పుడు ప్రారంభించారు! రామచంద్రగారి వియ్యంకుడూ అల్లుడూను—తనకొడుక్కి రిష్టువాచీ, సైకిలూ మామగారు యివ్వలేదని, సీతమ్మని నానాదెప్పుళ్లూదెప్పుతూ పుట్టింటికైనాపంపక, కాపరానికొచ్చిరెండేళ్లయికూడ ముచ్చటగా భర్తతో కూడా మాట్లాడనివ్వక, ఆమెని ఉసురుబెట్టినట్లుగా లేదేం! తన


మహాభల్లాతకి లేహ్యము

సమస్త కుష్టములను సమూలముగా
నాశనమొనరించు దివ్యౌషధము.

పొడలు. కొరకములు, మేహరోగములు, గ్రంథులు మొదలగునవి 10 మోతాదులలో నివారణమగును.

40 దినములకు సరిపోవు మందు రూ. 8-0-0
అనుపాన కషాయము రూ. 4-0-0

మోచాకంద రసాయనము

మలబద్ధకము, ఆసనమునందు దురద, బైటకు వెళ్లునపుడు రక్తముపడుట, మొలకలు మొదలగు సర్వవిధముల మూలములను కుదుర్చును.

20 తు॥ డబ్బా రూ. 3-0-0.

ఆర్య వైద్య మందిరం,
(డా॥ డి. వరసింహాచార్యులు)
ఈగవారిపాలెం (P. O.) చెంగల్పట్టుజిల్లా.

కూతుర్ని ఏలనంటే తనకిప్పుడు కష్టంగా ఉందా! స్థితిపరుడైయుండి కూడా అల్లుడి ముద్దుముచ్చట్లు తీర్చలేకుండా బాధపడుతున్నాడే—అటువంటిది ఋణాలపాలయిన శరభయ్యని, అల్లుడు ముద్దు ముచ్చట్లు తీర్చుమని పీడిస్తే ఏంలాభం—ప్రకాశాన్ని కూడా వాని అప్రయోజకత్వానికి బావ నానా చీవాట్లువేశాడు.

రామచంద్రంగారి కూడా బుద్ధిమారిపోయింది—తన వియ్యంకుడు శరభయ్యపట్ల తనుసంచరించిన మూర్ఖపునడతకి తానే సిగ్గుపడ్డాడు. తన అల్లుడూ, వియ్యంకుడూ కూడా, తమకి బుద్ధి చెప్పటానికి ఆడిననాటకమని గ్రహించారు రామచంద్రం గారు ప్రకాశమూనూ—

విశాఖపట్నంనుండి రామచంద్రంగారు అల్లుడ్ని కూతుర్నీ తీసుకొని ప్రకాశం సహాయంతో యింటికి వెళ్ళి మర్నాడే సీతమ్మనితీసికొని కుటుంబసహితంగా వియ్యంకుడు శరభయ్యయింటికి అతిథ్యానికి వచ్చారు. శరభయ్యసంతోషానికి పట్టపగ్గాలులేవు—వియ్యాలారి ఖర్చులనిమిత్తం ప్రకాశంభార్య సీతమ్మచేతికి వందరూపాయలిచ్చి వాడమన్నాడు—యీ లౌక్యం తనమామగారి పురమాయింపని గ్రహించలేనంత తెలివిమాలిందికాదు సీతమ్మ........


పెరటి వసారాలో పేపరుచదువుతూ కూర్చున్నాడు ప్రకాశం. సీతమ్మ తివాచీమీద కూర్చుని తమలపాకు యీనెలుతీస్తూంది.

" ఇంతకీ! పుట్టినరోగం కుదరాలంటే సరియైనమందే ఉపయోగించాలి! కుక్కకరిచిందనుకోండి! దానికి సరియైనమందు ఏమంటారు!

సీతమ్మ తనని హేళన చేస్తూందని ప్రకాశం తెలుసుకున్నాడు. నిజానికి సిగ్గుగూడ కలిగింది.

'నీలాటి తెలివైన భార్య ఉంటే సరియైన మందు దొరక్కపోతుందా!' అన్నాడు నవ్వుతూ.

వసంతకోకిల చెట్ల మరుగునుండి ఆ దంపతుల ఆనందమయ జీవితానికి యిచ్చే ప్రేమకానుకా అన్నట్లు 'కుహూ! కుహూ!' మంటూ ఎగిరిపోయింది.



గర్భస్రావం

పెద్దజ్వరము ప్రసవముతరువాత కేశములు ఎటుల రాలిపోవునో అటులనే గర్భస్రావము వెనుక గూడ రాలిపోవును. కొద్దిజబ్బుచేసినతరువాతకూడ జుట్టు రాలిపోవును. జబ్బుతో దిగులు ప్రారంభించిన ఎక్కువగా రాలిపోవును, కొన్ని విపరీత పరిస్థితులలో అమితముగా రాలిపోవును. ఏవిధమైన కారణముతో రాలిపోవుచున్నను, కేశవర్ధినితో అట్లు రాలుట మాన్పుకొనుడు. జుట్టురాలుట హానికరమైనది, కాని అది తప్పని విధికాదు. ఎందువల్లననగా దానిని నివారించుటకు కేశవర్ధిని కలదు. జబ్బు సమయములో కేశవర్ధినితో మీ జుట్టును రాలకుండ రక్షించుకొనుడు.

# కేశవర్ధిని

యిప్పుడే కేశవర్ధిని తీసుకొని మీ శిరోజములను జాగ్రత్తపర్చుకొని సౌందర్యమును పొందుడు.

కేశవర్ధిని అ. 12.

పోస్టేజి ప్యాకింగ్ వేరు.

వర్తకులందరియొద్ద దొరకును, లేక

సౌత్. ఇండియా కెమికల్స్,

ఆర్. ఎస్. పురం, : : కోయంబత్తూరు.